RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD


హైదరాబాద్ | శుక్రవారం, ఆగస్టు 14, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 104 | పేజీలు: 8 | వెల : రూ.1



## పైలట్ గంజాయి వాడకం వివాదం..

ఎయిరిండియా కీలక నిర్ణయం

## హీరోలు రానా, వెంకటేశ్ లకు ఎదురుదెబ్బ కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ



ఫిలింనగర్‌లోని ఆస్తి వివాదానికి సంబంధించి కేసు

సివిల్ వివాదంతో పాటు క్రిమినల్ కేసు కూడా కొనసాగవచ్చన్న హైకోర్టు

కింది కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశం

## ‘సర్’ పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు..

## ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

ఓటరు జాబితా సవరణ పేరుతో జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్న సీఈఓ

ఫారం తిరస్కరణకు గురైందంటూ రూ.5 కట్టాలని మోసపూరిత సందేశాలు

బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు చెప్పొద్దని అధికారుల సూచన

ఎన్నికల సంఘం ఇలాంటి కాల్స్ చేయదని, డబ్బులు అడగదని స్పష్టీకరణ

అనుమానిత సందేశాలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి




## కాళేశ్వరం, యూనిటీ మాల్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలి

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై రఘునందన్ రావు ధ్వజం

కాళేశ్వరం అక్రమాలపై డీపీఆర్ నుంచి విచారణ జరిపించాలన్న రఘునందన్‌రావు

కాంగ్రెస్ తప్పులపై కూడా విచారణ జరపాలని డిమాండ్

ప్రజలను దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీపడుతున్నాయని విమర్శ





## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన

ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు

‘వందేమాతరం’కు చట్టబద్ధ ?
రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన

రాజ్యసభ కూడా ‘వందేమాతరం’తోనే ముగింపు

చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు

పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి ‘వందేమాతరం’తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. ‘వందేమాతరం’ ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా

- మిగతా 2వ పేజీలో

# హిందూ-ముస్లింలు నాకు రెండు కళ్లలాంటివారు: సీఎం రేవంత్

### మైనారిటీ యువత తెలంగాణ రైజింగ్‌కు పనిచేయాలి.. 782 మంది ప్రతిభావంతులకు అభినందనలు



హైదరాబాద్, ఆగస్టు 13 (వాయిస్ టుడే):లి హిందూ, ముస్లింల మధ్య తనకు ఎలాంటి వ్యత్యాసం లేదని, ఇద్దరూ తనకు రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ఉద్యోగాలు సాధించిన మైనారిటీ యువత తెలంగాణ రైజింగ్ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. బంజారాహిల్స్‌లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన లితెలంగాణ మైనారిటీల ప్రతిభా సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గ్రూప్--1, 2, 3, 4 తదితర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఎంపికైన వారితో పాటు నీట్, ఐఐటీ, ఎన్ఐటీ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన లిలి782 మంది మైనారిటీ అభ్యర్థులనులి ఈ సందర్భంగా సీఎం అభినందించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, TGMREIS అధ్యక్షుడు మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**చదువుతోనే భవిష్యత్తుకు బాటలి**

“చదువొక్కటే మన భవిష్యత్తును మార్చుతుంది. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యపై దృష్టి పెట్టాలి. ఆ తర్వాత విద్యార్థులు నైపుణ్యాలపై దృష్టి సారించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో నైపుణ్యాలు ఉంటే ఉద్యోగ అవకాశాలకు కొదవ లేదు” అని సీఎం అన్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నైపుణ్యం కలిగిన యువతకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. యువతను నైపుణ్యాల పరంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ూజం) మారుస్తున్నామని, పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకొచ్చామని వివరించారు.

**కష్టపడి ఉద్యోగాలు సాధించారు**

సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన యువత కష్టపడి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని సీఎం అన్నారు. కష్టపడి చదివి విజయాలు సాధించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. “నైపుణ్యం ఉంటే భవిష్యత్తు మారుతుంది. మీరు సాధించిన విజయాన్ని వ్యక్తిగత అభివృద్ధికే పరిమితం చేయకుండా తెలంగాణ అభివృద్ధికి ఉపయోగపడేలా పనిచేయాలి” అని సూచించారు.

**మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ కొనసాగింపు**

మైనారిటీలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్లను తొలగించేందుకు గతంలో ప్రయత్నాలు జరిగినప్పటికీ అవి ఫలించలేదని

- మిగతా 2వ పేజీలో



## బంగ్లాదేశ్‌లో కరెంట్ కష్టాలు.. భారత్ సహకారం కోరిన పొరుగుదేశం

బంగ్లాదేశ్‌లో తీవ్ర విద్యుత్ సంక్షోభం

గ్రామీణ ప్రాంతాల్లో 10 గంటల వరకు కరెంట్ కోతలు

రాత్రి 8 గంటలకే దుకాణాలు మూసివేయాలని ప్రభుత్వ ఆదేశం

అదనపు డీజిల్ సరఫరా చేయాలని భారత్‌ను కోరిన బంగ్లాదేశ్

పొరుగు దేశమైన బంగ్లాదేశ్ ప్రస్తుతం తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా రాజధాని ఢాకా మినహా ఇతర గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 9 నుంచి 10 గంటల పాటు విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు

- మిగతా 2వ పేజీలో

# బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు’ పథకాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించి, వారిని కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**1.19 లక్షల మహిళలకు ప్రయోజనం:**

రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు.

ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**పేద, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత:**

కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ బీసీ మహిళలకు ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. అత్యంత పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథలు, వికలాంగులు, అలాగే



కుట్టు వృత్తిలో అనుభవం ఉన్న మహిళలకు నిబంధనల మేరకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. కుట్టు మిషన్ల వినియోగంపై అవసరమైన శిక్షణను కూడా తప్పనిసరి చేస్తున్నట్లు తెలిపారు.

**మొదటి దశలో 1.19 లక్షల మందికి అవకాశం:**

కుట్టు మిషన్లు కోరుకునే మహిళల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, మొదటి దశలో 1.19 లక్షల మంది అర్హులకు ప్రయోజనం కల్పిస్తామని మంత్రి చెప్పారు. భవిష్యత్‌లో పథకాన్ని మరింత విస్తరించి ఎక్కువ మంది బీసీ మహిళలకు ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## రాయదుర్గం భూముల వేలం ఆపండి

హైదరాబాద్ ఆగస్టు 13 : హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని అత్యంత విలువైన రాయదుర్గంలో 10.63 ఎకరాల వారసత్వ భూమి వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నేడు ఓ లేఖ రాశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించ తలపెట్టిన వేలాన్ని తీవ్రంగా ఖండించారు.గతంలో ప్రభుత్వ భూములను పూర్వీకులు అందించిన జాతీయ సంపదగా అభివర్ణిస్తూ ఉద్వేగభరిత ప్రసంగాలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక

- మిగతా 2వ పేజీలో

# రాజ్యసభలో రచ్చ...రచ్చ...



న్యూఢిల్లీ, ఆగస్టు 13 : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన ప్రదేశంలో ‘శుద్ధీకరణ’ పేరుతో హోమం చేయడం రాజకీయ దుమారం రేపింది. ఈ అంశం గురువారం రాజ్యసభను కుదిపేసింది. ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయగా.. కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఈ ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. బీజేపీ ఇలాంటి చర్యలను సమర్థించదని స్పష్టం చేశారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో ఆగస్టు 8న ఖర్గే ‘విజయ శంఖనాద’ సభ నిర్వహించారు. రెండు రోజుల తర్వాత శ్రీరామ్ సేనకు చెందిన కార్యకర్తలు అక్కడ హోమం చేసి వేదికను ‘శుద్ధి’ చేసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది.రాజ్యసభలో ఖర్గే మాట్లాడుతూ.. తన సభకు లక్షలాది మంది హాజరయ్యారని చెప్పారు. తాను ఏ మతం లేదా వర్గం గురించి మాట్లాడలేదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే మాట్లాడానని తెలిపారు. అయినా తన ప్రసంగం తర్వాత వేదికకు శుద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతేనా? రాజ్యాంగాన్ని ఎలా కాపాడుతున్నారని నిలదీశారు.ఈ ఘటనను ఖండించిన రాజ్యసభ ఛైర్మన్.. అంటరానితనం కంటే పెద్ద పాపం మరొకటి లేదని వ్యాఖ్యానించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు.ఖర్గే దళితుడు కావడంతోనే శుద్ధి చేశారని ఉత్తరాఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేశ్ గోదియాల్ ఆరోపించారు. దీనికి బీజేపీ రాష్ట్ర నేత ఖజన్ దాస్ స్పందించారు. ఖర్గే సభలో చేసిన కొన్ని నినాదాలు సనాతన వర్గాల మనోభావాలను దెబ్బతీశాయని చెప్పారు. రామ్‌లీలా మైదానం మతపరమైన ప్రాధాన్యం ఉన్న ప్రాంతమని తెలిపారు.శుద్ధి కార్యక్రమంతో బీజేపీకి సంబంధం లేదని నడ్డా స్పష్టం చేశారు. ఘటనపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు

శుక్రవారం, ఆగస్టు 14, 2026

# హిందూ-ముస్లింలు నాకు రెండు కళ్లలాంటివారు: సీఎం రేవంత్

సీఎం అన్నారు. ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం వల్ల మైనారిటీ కుటుంబాలు కూడా పెద్దఎత్తున ప్రయోజనం పొందుతున్నాయని చెప్పారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు**


గత ప్రభుత్వ హయాంలో గ్రూప్--1తో పాటు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు సక్రమంగా జరగలేదని సీఎం విమర్శించారు. గతంలో గ్రూప్--1 పరీక్ష పేపర్ లీక్ ఘటన చోటుచేసుకుందని ఆరోపించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అర్హత, నైపుణ్యం ఉన్నవారిని సభ్యులుగా నియమించాల్సి ఉండగా గతంలో అనామకులను నియమించారని విమర్శించారు.

**టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన**

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌తో పాటు నిపుణులతో చర్చించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను అడ్డుకునేందుకు అనేక ఆటంకాలు సృష్టించారని, వాటిని న్యాయపరంగా ఎదుర్కొని నియామకాలను పూర్తి చేశామని చెప్పారు. అభ్యర్థులను కుటుంబ సభ్యులుగా భావించి హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు న్యాయపోరాటం చేసి నియామక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లామని సీఎం వివరించారు.

**తెలంగాణ రైజింగ్‌లో యువత భాగస్వామ్యం**

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువత తమ బాధ్యతను గుర్తించి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విద్య, నైపుణ్యం, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో మైనారిటీ యువత మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. "హిందూ--ముస్లింలు ఇద్దరూ నాకు రెండు కళ్లలాంటి వారు. అందరినీ సమానంగా తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం"లి అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.




# కేరళ రాష్ట్రం పేరును "కేరళం"గా మార్చడానికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది

## భాష, సంస్కృతి, చారిత్రక గుర్తింపును ప్రతిబింబించేలా రాష్ట్రం పేరు మార్పు: ఎంపీ వద్దిరాజు




కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు బీఆర్ఎస్ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు.కేరళ రాష్ట్రం పేరు మార్పు బిల్లు--2026పై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. మలయాళం మాట్లాడే ప్రజల భాషా, సాంస్కృతిక, చారిత్రక గుర్తింపును ప్రతిబింబించేలా 'కేరళం' అనే పేరును అధికారికంగా గుర్తించాలనే ప్రతిపాదన అభినందనీయమని రవిచంద్ర అన్నారు. కేరళ శాసనసభ ఆమోదించిన తీర్మానం నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 3కు అనుగుణంగా మొదటి షెడ్యూల్‌లో మార్పు చేసేందుకు ఈ బిల్లు తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాల పేర్లు కేవలం భౌగోళిక గుర్తింపులు మాత్రమే కాదని,అవి ఆయా ప్రాంతాల వారసత్వం, భాష, సంస్కృతి, ప్రజల సామూహిక గుర్తింపును ప్రతిబింబిస్తాయన్నారు. రాష్ట్రాల ఆకాంక్షలను గౌరవించడం అంటే భారత సమాఖ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడమేనని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. కేరళతో తనకున్న అనుబంధాన్ని కూడా రవిచంద్ర సభలో ప్రస్తావించారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయాన్ని తెలంగాణతో పాటు తమిళనాడు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు సందర్శిస్తారని తెలిపారు. భక్తులు 41 రోజుల పాటు దీక్ష తీసుకుని శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. కేరళలోని శ్రీఅనంత పద్మనాభ స్వామి గురువాయూర్ ఆలయాలు వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు అలప్పుజ, మున్నార్ వంటి పర్యాటక ప్రాంతాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని ఎంపీ వద్దిరాజు వివరించారు. కేరళ ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, పర్యాటకం, సంస్కృతి వంటి రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. తెలంగాణలో కూడా కేరళకు చెందిన అనేక మంది ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా కేరళకు చెందిన నర్సులు వైద్యారోగ్య రంగంలో విశ్వసనీయమైన సేవలందిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. కేరళ సంప్రదాయ సంగీతం, కళలు, వాద్య పరికరాలకు కూడా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కేరళ కళాకారులు, సంగీత సంప్రదాయాల ప్రభావం కనిపిస్తోందని పేర్కొన్నారు. భాష, సంస్కృతి, చరిత్రకు అనుగుణంగా రాష్ట్రాల పేర్లను గౌరవించడం దేశ సమైక్యతకు విఘాతం కాదని, భిన్నత్వంలో ఏకత్వాన్ని మరింత బలపరుస్తుందని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు బీఆర్ఎస్ తరఫున మద్దతిస్తూ,ఈ చారిత్రక సందర్భంలో ఎంపీ వద్దిరాజు ఆ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పైలట్ గంజాయి వాడకం వివాదం.. ఎయిరిండియా కీలక నిర్ణయం

ఫుకెట్-ఢిల్లీ విమాన ఘటనలో పైలట్ గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కీలక నిర్ణయం తీసుకున్నాయి. తమ సంస్థలో పనిచేస్తున్న పైలట్లందరికీ తప్పనిసరిగా సైకోయాక్టివ్ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించాయి. ఈ ప్రక్రియ గురువారం (ఆగస్టు 13) నుంచే అమల్లోకి వచ్చిందని సంస్థలు స్పష్టం చేశాయి. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లలో కలిపి మొత్తం 5,000 మందికి పైగా పైలట్లు పనిచేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధమైన ఎటువంటి మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు వాడలేదని నిర్ధారించుకునేందుకు ఈ పూర్తిస్థాయి స్క్రీనింగ్ చేపడుతున్నట్లు సంస్థలు తమ పైలట్లకు పంపిన అంతర్గత సందేశంలో పేర్కొన్నాయి. గురుగ్రామ్ అకాడమీలో శిక్షణ సమయంలో, విమానం నడిపిన తర్వాత బ్రీఫింగ్ సెంటర్లలో, ఇతర కార్యాలయాల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రయాణికులు, భాగస్వాములకు భద్రతపై భరోసా కల్పించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నామని ఎయిర్‌లైన్ వర్గాలు వెల్లడించాయి. ఆగస్టు 4న ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న ఎయిరిండియా విమానం గాల్లో తీవ్రమైన కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో విమానం అకస్మాత్తుగా 300 అడుగుల ఎత్తును కోల్పోవడంతో, సిబ్బంది సహా కనీసం 24 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన జరిగినప్పుడు విమానంలో 137 మంది ప్రయాణికులు, 8 మంది సిబ్బంది ఉన్నారు. ప్రమాదం అనంతరం నిర్వహించిన వైద్య పరీక్షల్లో పైలట్-ఇన్-కమాండ్ గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. దశాబ్దాలుగా సంపాదించుకున్న నమ్మకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అందుకే గ్రూప్‌లోని పైలట్లందరికీ వెంటనే పూర్తిస్థాయి స్క్రీనింగ్ ప్రారంభిస్తున్నామని ఎయిరిండియా ఫ్లైట్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పైలట్లకు పంపిన సందేశంలో నొక్కిచెప్పారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిబంధనల ప్రకారం ఇప్పటికే నిర్వహిస్తున్న రాండమ్ పరీక్షలకు ఇది అదనమని సంస్థలు స్పష్టం చేశాయి.

# భారత్‌తో సరిహద్దు వివాదం.. ఒరిజినల్ పత్రాలపై చేతులెత్తేసిన నేపాల్

భారత్‌తో దశాబ్దాలుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం నేపథ్యంలో నేపాల్ ప్రభుత్వం ఇరకాటంలో పడింది. ఇరు దేశాల మధ్య సరిహద్దులను ఖరారు చేసిన 1816 నాటి చారిత్రక సుగౌలీ ఒప్పందానికి సంబంధించిన అసలు పత్రాలు తమ వద్ద ఉన్నాయో లేదో స్పష్టంగా తెలియదని నేపాల్ ప్రభుత్వం పార్లమెంటుకు వెల్లడించింది. లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా ప్రాంతాలపై భారత్‌తో వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. నేపాల్ విదేశాంగ మంత్రి షిశిర్ ఖనాల్ ఈ విషయాన్ని ప్రతినిధుల సభలో స్వయంగా వెల్లడించారు. కొన్ని ఒప్పందాలకు సంబంధించిన రికార్డులు నేషనల్ ఆర్కైవ్స్‌లో ఉన్నప్పటికీ, అవి అసలైన ఒప్పంద పత్రాలా కాదా అనే విషయంపై స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు. సుగౌలీ ఒప్పందంతో పాటు, 1950 నాటి శాంతి, స్నేహ ఒప్పంద పత్రాలు కూడా తమ వద్ద ఉన్నట్టు కొన్ని రికార్డుల ద్వారా తెలుస్తోందని.. అయితే, పార్లమెంటరీ కమిటీ ఆర్కైవ్స్, మ్యూజియంలు, వివిధ మంత్రిత్వ శాఖలలో శోధించినప్పటికీ, ఈ రెండు కీలక ఒప్పందాల అసలు ప్రతులు లభ్యం కాలేదని వివరించారు. 1814-16 మధ్య జరిగిన ఆంగ్లో-నేపాల్ యుద్ధం అనంతరం సుగౌలీ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, కాళీ (మహాకాళి) నదిని నేపాల్ పశ్చిమ సరిహద్దుగా నిర్ణయించారు. అయితే, ఆ నది లింపియాధురా వద్ద ఉద్భవిస్తుందని, కాబట్టి కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతాలు తమవేనని నేపాల్ వాదిస్తోంది. దీనికి భిన్నంగా, లిపులేఖ్ సమీపంలోని నీటి బుగ్గల నుంచి నది ప్రారంభమవుతుందని, చారిత్రక పరిపాలనా రికార్డుల ప్రకారం ఈ ప్రాంతాలు ఉత్తరాఖండ్‌లో భాగమని భారత్ స్పష్టం చేస్తోంది. 2020లో ఈ మూడు ప్రాంతాలను కలుపుతూ నేపాల్ తన నూతన రాజకీయ పటాన్ని విడుదల చేయగా, భారత్ దానిని తీవ్రంగా తోసిపుచ్చింది.

# రాయదుర్గం భూముల వేలం ఆపండి

అవే భూములను అమ్మకానికి పెట్టారంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ పరిసరాలు, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను అమ్మేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ భూముల నుంచి రాయదుర్గంలోని వారసత్వ రాతి ప్రదేశాల వరకు తెలంగాణ విలువైన ప్రజా ఆస్తులకు ప్రమాదం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.వేలం వేయాలని ప్రతిపాదించిన రాయదుర్గం పాన్‌మక్తా గ్రామంలోని సర్వే నంబర్ 83ని ఇప్పటికే హెరిటేజ్ సైట్‌గా ప్రకటించారు. దీని యాజమాన్య హక్కులపై ఎస్బీఐ, వక్ఫ్ బోర్డు మధ్య న్యాయవివాదాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి కేసులు పరిష్కారం కానప్పుడు థర్డ్ పార్టీ ప్రయోజనాలు కల్పించవద్దని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది" అని హరీశ్ రావు తన లేఖలో గుర్తుచేశారు. ఇదే భూముల పరిరక్షణ కోసం 2020లో రేవంత్ రెడ్డి కోర్టులను ఆశ్రయించారని చెప్పారు. "అప్పుడు కోర్టుకెక్కిన మీరే, ఇప్పుడు సీఎం అయ్యాక వివాదాస్పద ఆస్తిపై థర్డ్ పార్టీ హక్కులు ఎలా కల్పిస్తారు?" అని ప్రశ్నించారు.ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలను ఎకరాకు రూ. 237 కోట్ల చొప్పున వేలం వేయగా, ఆ భూమిపై ఎస్బీఐ యాజమాన్య హక్కులను ప్రకటించిందని, ఈ అంశం ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణలో ఉందని హరీశ్ రావు తెలిపారు. ఈ కేసు తేలకుండానే, అదే సర్వే నంబర్‌లోని మరో 10.63 ఎకరాలను వేలం వేయడం పరిపాలనా విచక్షణను, ప్రభుత్వ నిబద్ధతను ప్రశ్నిస్తోందని విమర్శించారు.భూమి యాజమాన్య హక్కులు చట్టబద్ధంగా తేలే వరకు ఎలాంటి వేలం, బదిలీ, రిజిస్ట్రేషన్ లేదా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టవద్దని ఆయన డిమాండ్ చేశారు. వారసత్వ ఆస్తికి సంబంధించిన రికార్డుల గల్లంతుపై విచారణ జరిపించాలని, వక్ఫ్ రికార్డుల మాయంపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం ఈ విలువైన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# బంగ్లాదేశ్‌లో కరెంట్ కష్టాలు.. భారత్ సహకారం కోరిన పొరుగుదేశం

చేపట్టింది. విద్యుత్ పొదుపులో భాగంగా రాత్రి ఎనిమిది గంటలకే షాపింగ్ మాల్స్, దుకాణాలు, మార్కెట్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంధన కొరతను అధిగమించేందుకు అదనపు డీజిల్ సరఫరా చేయాలని భారత్‌ను అభ్యర్థించింది. దేశంలో విద్యుత్ డిమాండ్ 18,000 మెగావాట్లకు చేరగా, సరఫరా మాత్రం 13,000 మెగావాట్లకే పరిమితమైంది. సహజవాయువు కొరత కారణంగా సుమారు 1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. గత నెలలో ఒక టెర్మినల్‌లో సంభవించిన అగ్నిప్రమాదం వల్ల ఎల్ఎన్జీ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీనికి తోడు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రెండు ఎల్ఎన్జీ నౌకలు కూడా సరుకును అన్‌లోడ్ చేయలేకపోయాయి. మైమెన్‌సింగ్, బరిశాల్, రంగ్‌పూర్, సిల్హెట్ వంటి ప్రాంతాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ఆగ్రహానికి గురైన స్థానికులు విద్యుత్ కార్యాలయాలపై దాడులకు పాల్పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ సంక్షోభం పరిశ్రమలు, రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా రొయ్యల సాగులో ఏరేటర్లు పనిచేయకపోవడంతో రైతులు భారీగా నష్టపోతుండగా, వస్త్ర పరిశ్రమ ఉత్పత్తికి కూడా తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఇండియా-బంగ్లాదేశ్ ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్ ద్వారా అదనపు డీజిల్ పంపాలని బంగ్లాదేశ్ ఇంధన శాఖ మంత్రి ఇక్బాల్ హసన్ మహమూద్ భారత హైకమిషనర్‌ను కోరారు. ప్రస్తుతం ఉన్న ఒప్పందం ప్రకారం భారత్ ఏటా 1,80,000 మెట్రిక్ టన్నుల డీజిల్‌ను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తోంది. అయితే, దిగుమతి చేసుకునే ఇంధనంపైనే అధికంగా ఆధారపడటం వల్ల తక్షణమే ఉపశమనం లభించే అవకాశాలు పరిమితంగానే ఉన్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# కాళేశ్వరం, యూనిటీ మాల్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలి: రఘునందన్‌రావు

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై కేవలం మూడు బ్యారేజీలకు మాత్రమే పరిమితం కాకుండా, డీపీఆర్ తయారీ నుంచి ముగింపు చెల్లింపుల వరకు సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు కోరుతూ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే లేఖ రాయాలని, తానే స్వయంగా కేంద్ర హోంమంత్రిని కలిసి విచారణ ముందుకు సాగేలా కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 202 కోట్ల నిధులు, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమితో చేపట్టనున్న 'యూనిటీ మాల్' ఒప్పందంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపైనా విచారణ జరగాలని రఘునందన్ రావు అన్నారు. గతంలో కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిపినప్పుడు, ఇప్పుడు కాంగ్రెస్ తప్పులపైనా దర్యాప్తు ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో జరిగిన 10 ఎకరాల భూకేటాయింపుతో పాటు ప్రస్తుత యూనిటీ మాల్ ఒప్పందంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు, కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఎకరం భూమి విలువ వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని, అవి కేవలం కస్టోడియన్లుగా మాత్రమే ఉండాలని ఎంపీ తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ప్రజల సొమ్మును దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని, అవినీతిలో ఈ రెండూ ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్న అన్నదమ్ముల్లా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రింగ్ రోడ్డు, ఫార్ములా-ఈ రేస్, కాళేశ్వరం వంటి విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మారుస్తూ ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించిన ఆయన, ఈ దోపిడీకి ముగింపు పలకాలంటే తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని పిలుపునిచ్చారు.

# హీరోలు రానా, వెంకటేశ్ లకు ఎదురుదెబ్బ.. కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్ : ప్రముఖ సినీ నటులు వెంకటేశ్, రానా, దగ్గుబాటి అభిరామ్, నిర్మాత డి. సురేశ్ బాబులకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. తమపై నమోదైన చోరీ, అతిక్రమణ కేసులను కొట్టివేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. ఆస్తికి సంబంధించిన సివిల్ వివాదం పెండింగ్‌లో ఉన్నంత మాత్రాన, క్రిమినల్ కేసు విచారణను నిలిపివేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లో గల డెక్కన్ కిచెన్ రెస్టారెంట్ ఆస్తికి సంబంధించి వ్యాపారవేత్త కోరె నందు కుమార్ ఈ కేసు దాఖలు చేశారు. తాను లీజుకు తీసుకున్న స్థలంలోని నిర్మాణాలను నిందితులు అక్రమంగా కూల్చివేశారని, చట్టవిరుద్ధంగా ప్రాంగణంలోకి ప్రవేశించి విలువైన వస్తువులను అపహరించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను, తన కుటుంబాన్ని బెదిరించడమే కాకుండా, కోర్టు స్టే ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ నిందితులు వాటిని బేఖాతరు చేశారని ఆరోపించారు. ఈ వివాదం పూర్తిగా సివిల్ వ్యవహారమని, దీనిపై క్రిమినల్ విచారణ జరపడం సరికాదని దగ్గుబాటి కుటుంబ సభ్యులు, వారి అకౌంటెంట్ గడ్డం విశ్వనాథం హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ వాదనతో జస్టిస్ ఎన్. తుకారాంజీ ధర్మాసనం ఏకీభవించలేదు. ఒకే వివాదంలో సివిల్, క్రిమినల్ అంశాలు మిళితమై ఉండవచ్చని, నేరపూరిత చర్యలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నప్పుడు విచారణను అడ్డుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. ఫిర్యాదు, వాంగ్మూలాలు, ఫోటోలు, వీడియో సాక్ష్యాధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కింది కోర్టు మెజిస్టేట్ ఈ కేసును విచారణకు స్వీకరించారని హైకోర్టు అభిప్రాయపడింది. లోతైన విచారణ ద్వారానే వాస్తవాలను తేల్చాల్సి ఉంటుందని, ప్రాథమిక దశలో సెక్షన్ 482 కింద కేసును కొట్టివేయలేమని వెల్లడించింది. ఈ తీర్పుతో నాంపల్లిలోని 17వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ కేసు విచారణ యథావిధిగా కొనసాగనుంది.

# 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు.. ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హెచ్చరించారు. నగదుతో పాటు సున్నితమైన బ్యాంకింగ్ వివరాలను దొంగిలించేందుకు కొందరు మోసపూరిత ఫోన్ కాల్స్, సందేశాలు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత విధానాల గురించి సీఈఓ కార్యాలయం సవివరంగా వెల్లడించింది. "ఓటరు గుర్తింపు కార్డులోని వివరాలు, 'సర్' ఫారంలోని వివరాలతో సరిపోలడం లేదని, అందుకే మీ దరఖాస్తు తిరస్కరణకు గురైందంటూ ఓటర్లకు సందేశాలు పంపుతున్నారు. సవరణ కోసం ఒక నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సాప్ లింక్‌పై క్లిక్ చేయాలని వారు సూచిస్తున్నారు. ఆ తర్వాత, నామమాత్రంగా రూ.5 చెల్లించాలని కోరుతూ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డుల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సీవీవీ నంబర్లు, ఏటీఎం పిన్‌ల వంటి అత్యంత రహస్య సమాచారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారు" అని సీఈవో వివరించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కానీ, తెలంగాణ సీఈఓ కార్యాలయం కానీ ఓటర్లకు ఇటువంటి సందేశాలు పంపదని, ఫోన్ కాల్స్ చేయదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటువంటి మోసపూరిత సమాచారాన్ని నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను పంచుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ఇటువంటి మోసాలు జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారిక ఈసీఐ ప్లాట్‌ఫారమ్‌లను సంప్రదించాలని లేదా నేరుగా తమ బూత్ స్థాయి అధికారులను కలవాలని అధికారులు సూచించారు.

# మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!



వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది. 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు. కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది. అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి. చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు


# ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు..

# కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం

**కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల్లో తీవ్ర అసంతృప్తి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**తెలంగాణ ప్రయోజనాల కోసం పార్లమెంట్‌లో బీఆర్ఎస్ నిరంతర పోరాటం**

**రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై కేంద్రాన్ని నిలదీశాం**



న్యూఢిల్లీ, ఆగస్టు 13 (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి కల్వకుంట్ల చంద్రశేఖర రావును తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన సందర్భంగా గురువారం ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం, అభివృద్ధి మందగించడం, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కాకపోవడంతో రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, మహిళలు, దివ్యాంగులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు.

### కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి

నిధులు, నీళ్లు, నియామకాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని రవిచంద్ర అన్నారు. రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, ఆసరా, కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారని చెప్పారు. కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ.10 వేల చొప్పున రైతుబంధు సాయం క్రమం తప్పకుండా అందించడంతో పాటు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించామని తెలిపారు. కాళేశ్వరం బహుళ దశల ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించి తెలంగాణను ఆకుపచ్చగా మార్చామని పేర్కొన్నారు.

### హైదరాబాద్‌ను ఐటీ, ఫార్మా హబ్‌గా తీర్చిదిద్దాం

మాజీ మంత్రి కేటీఆర్ పరిశ్రమల శాఖ బాధ్యతలు నిర్వహించిన సమయంలో విదేశాల నుంచి భారీగా పెట్టుబడులను ఆకర్షించి హైదరాబాద్‌ను ఐటీ, ఫార్మా రంగాలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దారని రవిచంద్ర అన్నారు. నగర అభివృద్ధి దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు దీటుగా జరిగిందని పేర్కొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు విఫలం

ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించడంలో, తెలంగాణకు రావాల్సిన నిధులు సాధించడంలో, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కిరణ్ కుమార్ రెడ్డి తమ ప్రభుత్వ వైఫల్యాలను పక్కనపెట్టి అధికారంలో లేని బీఆర్ఎస్, ఆ పార్టీ నాయకులపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

### రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోంది

ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని హామీ ఇచ్చి, రెండు మూడు ఎకరాల రైతులకు ఎకరాకు రూ.12 వేల చొప్పున మాత్రమే చెల్లిస్తున్నారని రవిచంద్ర ఆరోపించారు. అదీ క్రమం తప్పకుండా అందకపోవడం, సరిపడా యూరియా, డీఏపీ అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.

### ఎంఎంటీఎస్ విస్తరణకు డిమాండ్

హైదరాబాద్ ఎంఎంటీఎస్‌ను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన కొత్తగూడెం రైల్వే స్టేషన్‌ను డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం మీదుగా ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు రైల్వే మార్గాన్ని విస్తరించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.

### సింగరేణికి మరిన్ని బొగ్గు గనులు ఇవ్వాలి

తాడిచర్ల బొగ్గు గనిని సింగరేణి సంస్థకు అప్పగించినందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ అనుమతులు పొందిన ఐదు గనులతో పాటు ప్రైవేట్ సంస్థల ఆధీనంలో ఉండి పనులు నిలిచిపోయిన మరో మూడు గనులను కూడా సింగరేణికి అప్పగించాలని బీఆర్ఎస్ తరఫున కోరినట్లు వెల్లడించారు.

### విమానాశ్రయాల అభివృద్ధికి కేంద్రానికి విజ్ఞప్తి

మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయాల పనులను వేగవంతం చేయాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కోరామని చెప్పారు. ప్రతిపాదిత కొత్తగూడెం, జక్రాన్‌పల్లి విమానాశ్రయాలకు కూడా అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

### తెలంగాణ ప్రయోజనాలే బీఆర్ఎస్ లక్ష్యం

కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతూ ప్రాంతీయ పార్టీలను బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నాయని రవిచంద్ర ఆరోపించారు. వారి కుట్రలు, కుతంత్రాలు సాగబోవని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా లేకపోయినా తెలంగాణ ప్రజల గొంతును పార్లమెంట్ లోపల, బయట బలంగా వినిపిస్తుందని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, హక్కుల కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని, బీఆర్ఎస్ నాయకుల పర్యటనలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు.

# ఎర్రగడ్డ టిమ్స్ ఆసుపత్రికి స్వర్గీయ మాగంటి గోపీనాథ్ పేరు పెట్టాలి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నవీన్ పటేల్**

**పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి నిర్మాణం**



హైదరాబాద్, ఆగస్టు 14 (వాయిస్ టుడే): హైదరాబాద్ నగర ప్రజలకు, ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రపంచస్థాయి ప్రభుత్వ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్ ) ఆసుపత్రుల్లో ఎర్రగడ్డ టిమ్స్ కు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ పేరు పెట్టాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నవీన్ పటేల్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఐదు టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఆయన గుర్తుచేశారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ ఛాతి ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 22 ఎకరాల విస్తీర్ణంలో 1,000 పడకల సామర్థ్యంతో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయ మాగంటి గోపీనాథ్ ఈ ఆసుపత్రి ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని నవీన్ పటేల్ పేర్కొన్నారు. అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన అనేక అంశాల్లో గోపీనాథ్ ప్రత్యేక శ్రద్ధ చూపించారని తెలిపారు. "ఆసుపత్రి డిజైన్ నుంచి నిర్మాణం వరకు ప్రతి అంశాన్ని మాగంటి గోపీనాథ్ ఎంతో శ్రద్ధగా పరిశీలించారు. పేదలకు అత్యున్నత వైద్యం అందించాలన్నది ఆయన ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం టిమ్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాబోతున్న సమయంలో ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరం" అని నవీన్ పటేల్ అన్నారు.

బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేసిన మాగంటి గోపీనాథ్ సేవలకు నిజమైన నివాళిగా ఎర్రగడ్డ టిమ్స్ ఆసుపత్రికి ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ ఆసుపత్రి రెండేళ్ల క్రితమే పూర్తయ్యేదని ఆయన అభిప్రాయపడ్డారు. మాగంటి గోపీనాథ్ భౌతికంగా దూరమైనప్పటికీ, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని నవీన్ పటేల్ అన్నారు. మర్రి చెన్నారెడ్డి సేవల పట్ల తమకు పూర్తి గౌరవం ఉందని, ఆయన సేవలకు గుర్తుగా ఇప్పటికే అనేక ప్రభుత్వ సంస్థలు, కట్టడాలకు ఆయన పేరు ఉన్నందున ఎర్రగడ్డ టిమ్స్ కు మాగంటి గోపీనాథ్ పేరు పెట్టడం సముచితమని పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో జారీ చేసిన పేరుపెట్టే నిర్ణయానికి సంబంధించిన జీవోను పునరుద్ధరించాలని నవీన్ పటేల్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాగంటి గోపీనాథ్ అభిమానులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



# పెట్రోల్, డీజిల్, గ్యాస్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి వినతిపత్రం అందజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**ఎనిమిదేళ్లుగా మారని డీలర్ల మార్జిన్.. పెంచాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి**

న్యూఢిల్లీ, ఆగస్టు 13 (వాయిస్ టుడే): దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, సహజవాయువు (వంటగ్యాస్) డీలర్లు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం పార్లమెంట్ ఆవరణలో కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖల మంత్రి హర్దీప్ సింగ్ పూరీని కలిసి వినతిపత్రం అందజేశారు. డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

యునైటెడ్ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌కు చెందిన తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, హర్యానా, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇటీవల తనను, స్థాయీ సంఘం ఛైర్మన్ సునీల్ దత్తాత్రే తట్కరేను కలిసి డీలర్ల మార్జిన్ (కమీషన్) పెంచాలని కోరిన విషయాన్ని ఎంపీ రవిచంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

### ఎనిమిదేళ్లుగా మారని మార్జిన్

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ డీలర్లకు సుమారు ఎనిమిదేళ్ల క్రితం ఖరారు చేసిన మార్జిన్‌నే ఇప్పటికీ కొనసాగిస్తున్నారని రవిచంద్ర తెలిపారు. ఈ కాలంలో నిర్వహణ వ్యయాలు, సిబ్బంది ఖర్చులు, విద్యుత్, రవాణా, ఇతర నిర్వహణ వ్యయాలు గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు. మారిన ఆర్థిక పరిస్థితులు, పెరిగిన నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని డీలర్ల మార్జిన్‌ను తక్షణమే పునఃసమీక్షించి పెంచాల్సిన అవసరం ఉందని ఎంపీ వివరించారు. డీలర్ల సమస్యలపై ఎంపీ రవిచంద్ర చేసిన విజ్ఞప్తికి కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు.

# ఖనిజ సంపద దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముక

**గనులు, ఖనిజాల అభివృద్ధి - నియంత్రణ సవరణ బిల్లుపై రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు**

**రాష్ట్రాల హక్కులు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కేంద్రానికి విజ్ఞప్తి**

**కోయగూడెం, మణుగూరు, శ్రావణపల్లి గనులను సింగరేణికి కేటాయించాలని డిమాండ్**




న్యూఢిల్లీ, ఆగస్టు 13 (వాయిస్ టుడే): పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల నిర్మాణం, తయారీ రంగం, స్వచ్ఛ ఇంధన సాంకేతికతలు, దేశ భద్రతకు ఖనిజ సంపద వెన్నెముక వంటిదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రస్తుత తరుణంలో కీలక ఖనిజాలు, అరుదైన భూలోహాలు, వ్యూహాత్మక ఖనిజాల ప్రాధాన్యత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ--2026 బిల్లుపై గురువారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర మాట్లాడారు. దేశ ఆర్థికాభివృద్ధికి పారదర్శకమైన, స్థిరమైన, పెట్టుబడిదారుల్లో విశ్వాసం కలిగించే గనుల విధానం అత్యవసరమని అన్నారు.

### పన్నులు, రుసుముల్లో స్పష్టత అవసరం

గనుల రంగంలో పన్నులు, సెస్‌లు, ఇతర రుసుముల విధానంలో స్పష్టత, ఏకరూపత తీసుకురావడమే సవరణ బిల్లు ప్రధాన ఉద్దేశమని రవిచంద్ర వివరించారు. ఖనిజ హక్కులు, గనుల భూములపై రాష్ట్రాలు విధించే పన్నులు, రుసుముల విషయంలో కేంద్రం అవసరమైన నిబంధనలు, పరిమితులను నిర్దేశించే అధికారం పొందుతుందని తెలిపారు. దీంతో బహుళ పన్నుల భారం తగ్గి పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రాలు వసూలు చేసిన మొత్తాలకు చట్టబద్ధత కల్పిస్తూ, వాటిని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని బిల్లు స్పష్టం చేస్తున్నదని పేర్కొన్నారు.

### రాష్ట్రాల హక్కులను పరిరక్షించాలి

గనుల రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించే సంస్కరణలకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని, అయితే సమాఖ్య వ్యవస్థ స్ఫూర్తికి భంగం కలగకుండా ఖనిజ వనరులు కలిగిన రాష్ట్రాల ఆర్థిక, అభివృద్ధి హక్కులను కూడా సమానంగా పరిరక్షించాలని ఎంపీ అన్నారు. గనుల తవ్వకాల వల్ల పర్యావరణ పరిరక్షణ, పునరావాసం, సామాజిక బాధ్యత వంటి భారాలను ప్రధానంగా రాష్ట్రాలే భరిస్తున్నందున, వారి ఆదాయ హక్కులు, అభివృద్ధి అవసరాలకు తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

### తెలంగాణలో పారదర్శక విధానాలు

తెలంగాణ రాష్ట్రం ఖనిజ వనరుల నిర్వహణలో పారదర్శక విధానాలను అనుసరించిందని రవిచంద్ర తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి కే.టీ. రామారావు కృషితో గనుల అనుమతుల ప్రక్రియను సరళీకరించడం, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడం, ఖనిజ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరిగిందన్నారు. సహజ వనరులను ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి కల్పనకు వినియోగించే దిశగా గత ప్రభుత్వం కృషి చేసిందని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం రాష్ట్రంలో పలు సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.

### శాస్త్రీయ అన్వేషణ, పర్యావరణహిత తవ్వకాలు

దేశానికి ప్రస్తుతం శాస్త్రీయ ఖనిజ అన్వేషణ, పర్యావరణహితమైన మైనింగ్, డిజిటల్ పర్యవేక్షణ, దేశీయంగా విలువ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, పారదర్శక పరిపాలన అవసరమని ఎంపీ రవిచంద్ర అన్నారు. ఖనిజాలను వెలికితీయడమే లక్ష్యం కాకుండా, వాటి ఆధారంగా దేశంలోనే విలువను జోడించే స్వయం సమృద్ధిగల తయారీ వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

### సింగరేణికి మరిన్ని గనులు కేటాయించాలి

తాడిచర్ల బొగ్గు గనిని సింగరేణి సంస్థకు అప్పగించడంపై రవిచంద్ర సంతోషం వ్యక్తం చేశారు. సభలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కోయగూడెం, మణుగూరు, శ్రావణపల్లి బొగ్గు గనులను కూడా సింగరేణి సంస్థకు కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ గనులు సింగరేణికి దక్కితే వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. పెట్టుబడుల ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ, ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల హక్కుల మధ్య సమతుల్యతను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ గనులు, ఖనిజాల అభివృద్ధి--నియంత్రణ సవరణ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తున్నట్లు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శుక్రవారం 14 ఆగస్టు 2026

# రూ.30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

## అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 13(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్: రంగారెడ్డి నగర్ డివిజన్ లోని రంగారెడ్డి నగర్ లో రూ.30 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కాలనీల్లో రోడ్ల సమస్యను పరిష్కరించేందుకు రూ.30 లక్షల నిధులు మంజూరు చేసి విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజల ప్రాథమిక అవసరాలను పట్టించుకోకుండా, అనేక ప్రాంతాల్లో కనీస మౌలిక వసతుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యతను గత పాలకులు విస్మరించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేస్తూ పనులను చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గంలోని కాలనీలు, బస్తీలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని, రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కూన శ్రీశైలం గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతే శ్రీనివాస్ యాదవ్, జి రమేష్, బాలరాజు, రమేష్ మంజూల్కర్, కాజా బాయ్, తిమ్మయ్య, పురుషోత్తం, మాధవి, నయీమ్, ఆనంద్ గౌడ్, షకీర్, మల్లం శ్రీను, నారాయణ, రాకేష్, జ్ఞానేశ్వర్ రెడ్డి, తోకలా శ్రీనివాస్, శ్యామల, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



## తిరంగా ర్యాలీ ఘన విజయం

### – విద్యార్థులు, యువతకు హృదయపూర్వక అభినందనలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 13(వాయిస్ టుడే ): భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ ఘన విజయం సాధించింది. ఐడిపిల్ ఆ రోడ్ నుండి కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో సుమారు 4,000 మంది విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీ ఈటల రాజేందర్ , బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ డి. గిరి వర్ధన్ రెడ్డి , జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని ర్యాలీకి మరింత ఉత్సాహాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్. మల్లారెడ్డి , కొల్లి మాధవి , తాదూరి శ్రీనివాస్, కాంతారావు, శేఖర్ యాదవ్, రావుల శేషగిరి, విఘ్నేష్, నల్ల జై శంకర్ గౌడ్, వేముల రమేష్, గారిగే శేఖర్, పులి బలరాం, సుబ్బారావు, నందనం దివాకర్, రాజా సదానందం, రాజేష్ చారి, ఝాన్సీ, నాగదీప్, శ్యామ్ కిరణ్ రెడ్డి, శ్రీనాథ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో విద్యార్థులు, యువత చూపిన ఉత్సాహం, క్రమశిక్షణ, దేశభక్తి అభినందనీయం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి, యువతకు హృదయపూర్వక అభినందనలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ర్యాలీ విజయవంతం కోసం కృషి చేసిన బీజేవైఎం వాలంటీర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ సమిష్టి కృషి వల్లే ఈ తిరంగా ర్యాలీ ఇంత ఘన విజయాన్ని సాధించింది.



## భౌరంపేట్ శ్రీ దుర్గాదేవి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 13(వాయిస్ టుడే ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ శ్రీ దుర్గాదేవి ఆలయ నూతన కమిటీని గ్రామ నాయకులు, పెద్దలు, భక్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడిగా వెంకట్రామ్ ఆనంద్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్లుగా వి . సుభాష్ రెడ్డి , కే . సందీప్ చారి , ట్రెజరర్‌గా ఈ . లక్ష్మీకాంత్ రెడ్డి , జనరల్ సెక్రటరీగా దుబ్బ విష్ణు , జాయింట్ సెక్రటరీగా కే . నవీన్ చారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా ఈ. కృష్ణ రెడ్డి, ఈ . జాంగా రెడ్డి, జి . బుచ్చిరెడ్డి, న్ . హన్మంత్ రెడ్డి, చింత వెంకటేష్, నామాల రాము, డి . మహేష్,శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను గ్రామ పెద్దలు, నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులంతా ఐక్యంగా పనిచేస్తూ, గ్రామస్తులు మరియు భక్తులను కలుపుకొని ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఎటువంటి భేదాభిప్రాయాలకు, బేషజాలకు తావులేకుండా అందరూ కలిసి పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

### – బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 13(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ దుండిగల్ ఇండస్ట్రీ ఏరియాలో ఓ కంపెనీలో సితేందర్ రామ్ అనే కార్మికుడు పనిచేస్తున్నాడు.. ఆ కార్మికునికి జనవరి నెల వేతనం 16000/- వేలు రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో... ఎవరైతే మనకు న్యాయం చేస్తారని తెలుసుకొని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికుడు సితేందర్ రామ్ కి జరిగిన అన్యాయం వివరించారు, వెంటనే స్పందించిన రవి హుటాహుటిన దుండిగల్ ఇండస్ట్రీ కంపెనీ యజమాన్యంతో మాట్లాడి కార్మికునీకి రావలసిన జనవరి నెల వేతనం కార్మికుడు సితేందర్ రామ్ కు పైసలు రూపంలో వేతనం మొత్తం 16000/- రూపాయలు ఇవ్వడం జరిగింది... కార్మికుడు సితేందర్ రామ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న బీఎల్ఏలు, సీనియర్ నాయకులకు ఘన సన్మానం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 13(వాయిస్ టుడే ): ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు ఎస్ ఐ ఆర్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న నిజాంపేట్ డివిజన్, బండారి లేఔట్ డివిజన్, బాచుపల్లి డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లకు, సీనియర్ నాయకులను ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి కలిసి సన్మానించిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పనిచేసిన బి ఎల్ ఏ లకు, సీనియర్ నాయకులకు, డివిజన్ అధ్యక్షులకు శుభాభినందనలు తెలియచేస్తూ, రానున్న రోజులలో కూడా నిబద్దతతో పనిచేసి నూతన ఓటర్ల రిజిస్ట్రేషన్ కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు సంతాపం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 13(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ డి.పోచంపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆనబోయిన రాజశేఖర్ యాదవ్ తల్లి ఆనబోయిన అంజమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని తన మద్దతును మరియు ధైర్యాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, భాస్కర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, సర్కిల్ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, పాక్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, నాయకులు మైసయ్య గౌడ్, బైండ్ల గోపాల్, శ్రీకాంత్ యాదవ్, కట్టా సుందర్ బాబు, కుసుంబ, సాంబ రాజు, శేఖర్, మరియు స్థానికులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు(వాయిస్ టుడే): ముత్తంగి డివిజన్, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని సరిహద్దు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న మొరిగినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఇస్నాపూర్ మున్సిపల్, ముత్తంగి డివిజన్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల నుండి వచ్చే మురుగు నీటిని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని యుజిడిల ద్వారా తరలించాల్సి వస్తోందని తెలిపారు. యుజిడిల పైపు సామర్థ్యం తక్కువ ఉండడం మూలంగా నిరంతరం సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో జనాభాకు అనుగుణంగా నూతన అంతర్గత మురుగు నీటి కాలువల పైపులైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అతి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు, డిఈలు కృష్ణవేణి, నరసింహ రావు, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, కౌన్సిలర్లు ఆంజనేయులు, వెంకటేష్, మేరాజ్ ఖాన్, నిజాముద్దీన్ బాబా, అబిద్, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.



## గీతంలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

### నూతన విద్యార్థులను స్వాగతించిన స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్

పటాన్ చెరు(వాయిస్ టుడే): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 2026-27 బ్యాచ్ కు ఘనంగా ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించి, నూతన విద్యార్థులను ఘనంగా స్వాగతించాయి. సంగీతం, నృత్యం, స్కిట్లు, ర్యాంప్ వాక్ లు, విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో గీతం ప్రాంగణమంతా కళకళలాడింది. ఫుడ్ స్టాల్స్, ఆటలు, ఫోటోబూత్ లు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఫ్రెషర్స్ కు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, తోటి విద్యార్థులు, సీనియర్లతో మమేకమవ్వడానికి ఒక అవకాశాన్ని కల్పించాయి. విద్యార్థులు నేర్చుకోవడానికి, ఒకరితో ఒకరు మమేకమవ్వడానికి, తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, చిరస్మరణీయమైన జ్ఞాపకాలను నిర్మించుకోవడానికి ప్రోత్సహించే ఉత్సాహభరితమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించాలనే గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. తమ విశ్వవిద్యాలయ ప్రయాణానికి ఒక చిరస్మరణీయమైన ఆరంభాన్ని అందించినందుకు ఫ్రెషర్స్ తమ సీనియర్లకు కృతజ్ఞతలు తెలియజేయడంతో, ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా క్రీడా పోటీలు

నాచారం (వాయిస్ టుడే): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హబ్సిగూడలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కబడ్డీ, ఖో-ఖో, లెమన్ అండ్ స్పూన్ పోటీలతో పాటు క్రికెట్ పోటీలను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు పుష్ప తెలిపారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అయితే పాఠశాలకు ప్రత్యేక క్రీడా మైదానం అందుబాటులో లేకపోవడంతో క్రీడా పోటీల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతోందని ప్రధానోపాధ్యాయురాలు పుష్ప తెలిపారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు పాఠశాలకు క్రీడా మైదానం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ క్రీడా కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు టీచర్స్ పాల్గొన్నారు.

# జెన్ జీ పోరాట స్ఫూర్తితో బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనను సాగనంపాలి




నాచారం (వాయిస్ టుడే): జెన్-జీ యువత పోరాట స్ఫూర్తితో బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనను సాగనంపాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. మునుగోడు మండలంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా 15వ మహాసభ గురువారం నిర్వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి అనమల్ల నవీన్ అధ్యక్షత వహించారు. మహాసభకు ముందు అంబేద్కర్ కూడలి నుంచి సత్య ఫంక్షన్ హాల్ వరకు యువజన ప్రదర్శన నిర్వహించారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం పోరాడుతామని నినాదాలు చేస్తూ యువత ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం ధర్మేంద్ర ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం యువతపై కపట ప్రేమ చూపుతోందని విమర్శించారు. యువతకు ఉపాధి, నాణ్యమైన విద్య, సామాజిక భద్రత కల్పించే విధానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీలు, విద్యా వ్యవస్థలో లోపాలు, పోటీ పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంపై జెన్-జీ యువత సాగిస్తున్న పోరాటాలు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్థాయికి చేరాయని పేర్కొన్నారు. యువత ప్రశ్నిస్తే అణచివేయడం, ఉద్యమిస్తే కేసులు, నిర్బంధాలతో భయపెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఒకవైపు యువతను దేశ భవిష్యత్తుగా కొనియాడుతూ.. మరోవైపు ఉద్యోగ అవకాశాలను తగ్గించడం, ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం, విద్యను ఖరీదైనదిగా మార్చడం సరికాదన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో యువతను విభజించే రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు, విద్య, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య హక్కులు, శాస్త్రీయ దృక్పథం కోసం యువత ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, పోటీ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి, గురజ రామచంద్రం, రామలింగయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, ఎస్‌కే షరీఫ్, మల్లేశం, గడ్డం నవీన్, లోకేష్, వెంకటాచారి, మహేష్, రామకృష్ణ, రవి, బోస్కా పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి

**చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**



కూకట్‌పల్లి, ఆగస్టు 13(వాయిస్ టుడే): వివేకానంద నగర్ కమిటీ హాల్‌లో నిర్వహించిన వన్ డే వన్ డివిజన్ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ కాలనీకి సంబంధించిన పలు సమస్యలను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సీఎంసీ కమిషనర్ సృజన, స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ సమక్షంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి కాలనీ సమస్యలను వివరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. ముఖ్యంగా పాపిరెడ్డి నగర్ బీ-బ్లాక్ రోడ్డు నంబర్లు 1, 2లో నూతన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. కాలనీలో తాగునీటి సరఫరా సరిపడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను వెంటనే పరిష్కరించి సక్రమంగా నీటి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సీ-బ్లాక్ రోడ్డు నంబర్ 17లో విద్యుత్ ఎల్‌టీ లైన్ తరచూ తెగిపడుతుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అక్కడ నూతన ఎల్‌టీ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డు నంబర్ 18లోని ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. కాలనీలో దోమల సమస్య తీవ్రంగా ఉందని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం ఫాగింగ్ నిర్వహించాలని శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వీధి దీపాల సమస్యలను పరిష్కరించి, అవసరమైన ప్రాంతాల్లో ఎల్‌ఈడీ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీలోని ఇతర సమస్యలను కూడా అధికారులు పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పరిష్కరించాలని శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాలనీ నాయకులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనతో కూకట్‌పల్లిలో అభివృద్ధికి కొత్త శకం: బండి రమేష్

కూకట్‌పల్లి, ఆగస్టు 13(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త శకం ప్రారంభమైందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. కేపీహెచ్‌బీ ప్రజయ్ అపార్ట్‌మెంట్స్ రోడ్, గోకుల్ ప్లాట్స్ వద్ద నిర్వహించిన ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు గాంధీ, మాధవరం కృష్ణారావు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్, మేడ్చల్--మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తదితరులతో పాటు బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన జీవన ప్రమాణాలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో గృహ నిర్మాణ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ టవర్స్ వంటి నిర్మాణాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన నివాస సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. బండి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు. ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన జరగడం కూకట్‌పల్లి ప్రజలకు ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన గృహ వసతితో పాటు నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. కూకట్‌పల్లి అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సహకారానికి బండి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూకట్‌పల్లిని మరింత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్‌చెరు జర్నలిస్టుల ఐక్యతకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు

### త్వరలో పటాన్‌చెరులో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహిద్దాం: కే. విరహత్ అలీ

### విరాహత్ ఆలిని మర్యాదపూర్వకంగా కలిసిన పటాన్చెరు నూతన కార్యవర్గం



పటాన్ చెరు(వాయిస్ టుడే): టీయూడబ్ల్యూజే-ఐజేయూ పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీని గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని యూనియన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన, పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల సమావేశం కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమై రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ప్రశంసించారు. సంఘం పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా కార్యవర్గం పనిచేసిందని కొనియాడారు.

టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంఘానికి 75 ఏళ్ల ఘన చరిత్ర ఉందని పేర్కొన్న ఆయన, క్రమశిక్షణకు మారుపేరైన ఈ సంఘంలో ప్రతి జర్నలిస్టు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పదవి అనేది అధికారం కాదని, అది ఒక బాధ్యత మాత్రమేనని అన్నారు. అహంకారానికి దూరంగా ఉండి సేవాభావంతో పనిచేసినప్పుడే పదవికి గౌరవం లభిస్తుందని తెలిపారు. త్వరలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని పటాన్‌చెరులో భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందుకు స్థానిక కార్యవర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పటాన్‌చెరుకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ ప్రాంతం ప్రత్యేక అనుభూతి కలిగి ఉందని, ఆ ప్రాముఖ్యతను మరింత పెంచేలా నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు.

యూనియన్ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి ఒక్కరిని నాయకత్వం గుర్తిస్తుందని, వారి సేవలను ఎల్లప్పుడూ గౌరవిస్తుందని విరహత్ అలీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న బసవేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా జాయింట్ సెక్రటరీ భూపాల్ రెడ్డి, చిన్న, మధ్య తరహా పేపర్ల సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ ఈశ్వర్ చౌహాన్,పటాన్చెరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు శివకుమార్, శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,ఈసీ మెంబర్లు శేఖర్, సిద్దు, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర, జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



## బీజేపీ కార్మిక విభాగం మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్‌గా కర్నాటి యోగేశ్వర్ రెడ్డి

నాచారం (వాయిస్ టుడే): బీజేపీ కార్మిక విభాగం మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్‌గా ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు కర్నాటి యోగేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ సూచించారు. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతను పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహిస్తానని యోగేశ్వర్ రెడ్డి తెలిపారు. తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ బీజేపీ నాయకులు హన్మంత్ బిరాధర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చంద్రమౌళి, రాజిరెడ్డి, జవాజీ శ్రీధర్ రెడ్డి, గందమల్ల గోపి, నవీన్ గౌడ్, నవీన్ చింటూ, దోనేపూడి వెంకట్, మంజులవాణి, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, విద్యాసాగర్, శామీర్‌పేట్ చంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## లాలాపేట్‌లో ఘనంగా బోనాల పండుగ, తొట్టెల ఊరేగింపు

### బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక: ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

నాచారం (వాయిస్ టుడే): బోనాల పండుగను పురస్కరించుకుని లాలాపేట్‌లో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకురాలు స్టాలిన్ కృష్ణవేణి నివాసం వద్ద ఏర్పాటు చేసిన బోనాల పండుగ, తొట్టెల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తరతరాలుగా వస్తున్న బోనాల సంప్రదాయాలను కొనసాగిస్తూ, భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. బోనాల పండుగ సందర్భంగా కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన స్టాలిన్ కృష్ణవేణిని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ ప్రజలంతా ఐక్యంగా పండుగలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు, కార్యక్రమానికి హాజరైన నాయకులు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద సంఖ్యలో స్థానికులు, మహిళలు, యువత పాల్గొని బోనాల వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.



## ఇస్నాపూర్‌లో పరిశ్రమల మాటున ప్రభుత్వ స్థలాల కబ్జా

**ప్రభుత్వ శాఖల అనుమతులు, ఆదేశాలు బేఖాతార్.**

**వ్యర్థ విష జలాలను యదేచ్ఛగా చెరువులోకి పంపిస్తున్న పరిశ్రమ యాజమాన్యం.**

**ఎన్ని ఫిర్యాదులు వచ్చిన అటువైపు కన్నెత్తి కూడా చూడని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు**

**చోద్యం చూస్తున్న ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్.**

**ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి పరిశ్రమలు ఏర్పాటు చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు.**

పటాన్ చెరు(వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం పాశంమైలారం పారిశ్రామిక వాడలోని సర్వేనెంబర్ 496 ప్రభుత్వ స్థలం కబ్జా. ఇప్పటికే కాలుష్యంతో అలమటిస్తున్న మాకు కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఈ పరిశ్రమలు మాకొద్దంటూ కౌన్సిలర్ల ఆవేదన. పాశమైలారంలో కాలుష్యం వెదజల్లే అనేక కంపెనీలు ఇప్పటికే ఉన్నాయని, వాటి వల్ల ఇక్కడ నివసిస్తున్న మాకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని ఇక్కడి ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన. కాలుష్య కోరల్లో చిక్కుకున్న మాకు ఇక్కడ నీళ్లు తాగాలన్న భయమేస్తోందని, బోర్లు వేసిన అందులో నుంచి కాలుష్యతో కూడిన నీళ్లు వస్తాయని అలా అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన చర్యలు శూన్యమని మండిపడ్డారు. అంతేకాకుండా పాశ మైలారం పారిశ్రామిక వాడ అంటేనే అంటేనే కాలుష్య గ్రామాలు అన్నట్టుగ ఇదంతా సహజమే అన్నట్టుగ అధికారుల తీరు వాళ్ల అలసత్వాన్ని తప్పు పట్టారు. దీనికి తోడుగా మరో కంపెనీ ఇక్కడ పెట్టి ఇష్టానుసారంగ రోడ్లపై వ్యర్థ జలాలను వదులుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల అభ్యర్థన మేరకు రోడ్లపై వస్తున్న వ్యర్థ జలాలను పరిశీలించిన ౦+××జ జోనల్ మేనేజర్ విట్టల్. ఇక్కడ నుంచి ఈ కంపెనీ తొలగించాలంటూ కౌన్సిలర్లు, గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

వాయిస్
హైదరాబాద్
శుక్రవారం 14 ఆగస్టు 2026



## ఐడీపీఎల్ కాలనీ నుంచి కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

కూకట్‌పల్లి, ఆగష్టు 13(వాయిస్ టుడే): భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అర్బన్ ప్రాంతంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఐడీపీఎల్ కాలనీ నుంచి కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, జిల్లా బీజేపీ అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జాతీయ జెండాను చేతబూని ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు జాతీయ జెండాలను చేతబూని "భారత్ మాతాకీ జై", "వందేమాతరం" అంటూ దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఐడీపీఎల్ కాలనీ నుంచి ప్రారంభమైన ర్యాలీ కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశంపై తమకున్న గౌరవాన్ని చాటాలని పిలుపునిచ్చారు. యువత, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి స్ఫూర్తిని మరింతగా పెంపొందించాలని కోరారు. ఈ ర్యాలీని విజయవంతం చేసిన కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలకు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు వడ్డేపల్లి రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ భావాన్ని చాటుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు.




## లైబ్రరీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి

### రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో లైబ్రరీ దినోత్సవం

రంగారెడ్డి: భారతదేశంలో లైబ్రరీ సైన్స్‌కు పితామహుడిగా గుర్తింపు పొందిన లిలిడా. ఎస్.ఆర్. రంగనాథన్‌లిలిను స్మరించుకుంటూ రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో లైబ్రరీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. న్యాయవాదుల సంఘంలో గతంలో లైబ్రరీ సెక్రటరీలుగా సేవలందించిన మాజీ కార్యదర్శులను శాలువాలతో సన్మానించారు.

### లైబ్రరీల ఏర్పాటుకు ప్రాధాన్యం అవసరం

ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని స్థానిక సంస్థలు ఆస్తి పన్నుతో పాటు విధిగా లైబ్రరీ సెస్‌ను కూడా వసూలు చేస్తున్నప్పటికీ, ప్రజలకు అవసరమైన స్థాయిలో లైబ్రరీల ఏర్పాటు, అభివృద్ధికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అన్నారు. ప్రతి ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో లైబ్రరీలను ఏర్పాటు చేయడంతో పాటు, అన్ని రంగాలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కోరారు. పుస్తక పఠనం ద్వారా యువత, విద్యార్థులు, పిల్లలు, పెద్దలు తమ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్ వినియోగం పెరిగిన నేపథ్యంలో పుస్తక పఠనం యువతను మొబైల్ వ్యసనం నుంచి దూరం చేసి, విజ్ఞానం, ఆలోచనా శక్తి పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

### విదేశాలతో పోలిస్తే వెనుకబాటు

విదేశాలతో పోలిస్తే భారతదేశంలో ప్రజా లైబ్రరీ వ్యవస్థ ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి లైబ్రరీల సంఖ్యను పెంచడంతో పాటు, ఉన్న గ్రంథాలయాలను ఆధునికీకరించాలని కోరారు. లైబ్రరీలు కేవలం పుస్తకాలు చదివే ప్రదేశాలుగా కాకుండా విద్యార్థులు, యువత విజ్ఞానాన్ని పెంపొందించుకునే కేంద్రాలుగా, సమాజంలో బాధ్యతాయుతమైన వాతావరణాన్ని నిర్మించే వేదికలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, మాజీ లైబ్రరీ సెక్రటరీలు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందుతున్న హోం గార్డ్ బాలరాజుకి జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆత్మీయ వీడ్కోలు

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 13 (వాయిస్ టుడే):జిల్లా పోలీస్ శాఖ లో హోంగార్డ్ గా గత 30 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న బాలరాజు ను జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూలమాల వేసి శాలువల తో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణ లో అంకిత భావం తో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగం లో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మీ సేవలు మరువమని,పదవి విరమణ చేసిన మీరు కుటుంబం లో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని జిల్లా ఎస్పీ కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఆర్.ఐ రమేష్, బాలరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## హబ్సిగూడలో ఘనంగా తిరంగా యాత్ర

నాచారం (వాయిస్ టుడే): ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశభక్తిని చాటేలా హబ్సిగూడ చౌరస్తాలో జాతీయ జెండాల ప్రదర్శన, తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. అబ్దుల్లాపూర్‌మెట్ జిల్లా ఓబీసీ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో రఘుపతి గౌడ్ నాయకత్వంలో జాతీయ జెండాలతో యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువతలో దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, భారతీయ వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత యువతపై ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలోనూ దేశభక్తి కార్యక్రమాలను నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.



## భువనగిరిలో విషాదం.. విద్యార్థినిపై వేపచెట్టు కొమ్మ కూలి మృతి

### బాగాయత్ పాఠశాలలో ఘటన.. పలువురు విద్యార్థులకు గాయాలు

### ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన విప్ బీర్ల అయిలయ్య

భువనగిరి, ఆగస్టు 13 (వాయిస్ టుడే): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బాగాయత్ పాఠశాల ఆవరణలో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. పాఠశాల మైదానంలో విద్యార్థులు ఆడుకుంటుండగా భారీ వేపచెట్టు కొమ్మ ఒక్కసారిగా విరిగి విద్యార్థులపై పడింది. ఈ ఘటనలో లిలిహలీమా అనే విద్యార్థిని మృతి చెందగా, పలువురు విద్యార్థులు గాయపడ్డారు. చెట్టు కొమ్మ కూలిన ఘటనలో గాయపడిన విద్యార్థులకు తొలుత స్థానికంగా చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన కొందరిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. అయితే హలీమా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సమాచారం.

### విద్యార్థులను పరామర్శించిన విప్

ఘటన విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే లిలిబీర్ల అయిలయ్యలిలి బీబీనగర్‌లోని ఎయిమ్స్‌కు చేరుకుని చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

### ఆర్థిక సాయం ప్రకటన

మృతి చెందిన విద్యార్థిని హలీమా కుటుంబానికి లిలిరూ.10 వేల ఆర్థిక సహాయంలిలి అందిస్తున్నట్లు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. గాయపడిన విద్యార్థులకు చికిత్స నిమిత్తం ఒక్కొక్కరికి లిలిరూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయంలిలి అందిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులపై చెట్టు కొమ్మ కూలి ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరమని బీర్ల అయిలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. హలీమా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వెంకటేశం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ

### హత్య రాజకీయాల ఆరోపణ లను ఖండించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్




సిరిసిల్ల, ఆగస్టు 13 (వాయిస్ టుడే): వెంగళ వెంకటేశం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. వెంకటేశం కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని పేర్కొన్నారు. వెంకటేశం హత్య కేసు లో పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హత్య రాజకీయాలకు పాల్పడుతోందంటూ స్థానిక ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను సంగీతం శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వా నికి హత్య రాజకీయాలు చేసే సంస్కృతి లేదని స్పష్టం చేశారు. కేసు లో వాస్తవాలు వెలుగు లోకి వచ్చేలా పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు సుర దేవరాజు, రాగుల జగన్, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారులు, కళాకారులను గుర్తించి గౌరవించాలి

### తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి




వేములవాడ, ఆగస్టు 13: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, కళాకారు లను ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (ఖఖఫ్) కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి కోరారు.వేములవాడ లోని తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయం లో ధూమ్‌ధామ్, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వంటావార్పు వంటి కార్యక్రమాల ద్వారా ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన కళాకారులు, ఉద్యమకారులను గుర్తించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు డా. చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అన్ని మండల కేంద్రాల్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఉద్యమకారులు, కళాకారులను గుర్తించి సత్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల కేకే కమిటీ కాలయాపన చేయకుండా సెప్టెంబర్ 17లోపు అర్హులైన ఉద్యమకారులు, కళాకారులకు రూ.25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం కల్పించాలని డిమాండ్ చేశారు. సాంస్కృతిక సారథిలో 1,000 మంది నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ బొడ్డు రాములు, దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్, రాజన్న సిరిసిల్ల ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాగల సుధాకర్, మనువాడ దేవయ్య తదితర కళాకారులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసంలోనైనా రాజన్న భక్తులకు దర్శనం కల్పించాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



వేములవాడ, ఆగస్ట్ 13 (వాయిస్ టుడే): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం లో అభివృద్ధి పనుల పేరు తో గత తొమ్మిది నెలలు గా భక్తులకు స్వామి వారి దర్శనాన్ని పరిమితం చేయడం లేదా నిలిపివేయడం వల్ల భక్తుల మనో భావాలు దెబ్బతింటున్నాయని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు.శ్రావణ మాసం లో నైనా భక్తులందరికీ రాజన్న దర్శన భాగ్యం కల్పించాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ.. గత తొమ్మిది నెలలుగా రాజన్న దర్శనం కోసం ఎదురుచూస్తున్న భక్తులకు ఇకపై మరింత జాప్యం చేయకుండా శ్రావణ మాసం లోనే శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి అవకాశం కల్పించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఆలయం లో అభివృద్ధి పనులు కొనసాగు తున్నప్పటికీ భక్తుల ఆధ్యాత్మిక భావోద్వేగాలు, విశ్వాసాలను దృష్టి లో ఉంచుకుని దర్శనానికి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. అభివృద్ధి పనులకు భక్తులు పూర్తి గా సహకరిస్తారని, అయితే అభివృద్ధి పేరుతో భక్తుల ఆధ్యాత్మిక హక్కులు, మనోభావాలు దెబ్బతినకుండా ప్రభుత్వం, ఆలయ అధికారులు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని అన్నారు.శ్రావణమాసం అత్యంత పవిత్రమైన మాసమని, ఈ సమయం లో రాజన్నను దర్శించుకోవాలని లక్షలాది మంది భక్తులు కోరుకుంటారని తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని గౌరవించి వెంటనే దర్శన ఏర్పాట్లు కల్పించాలని బీజేపీ తరపున రెడ్డబోయిన గోపి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, జిల్లా నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రజనీకాంత్




కరీంనగర్,ఆగస్టు 13(వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజనీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ సంక్షోభంలోకి నెట్టివేస్తోందని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు కళాశాలలకు వెళ్లి తమ సర్టిఫికెట్లు తీసుకోవాలంటే యాజమాన్యాలు డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొందని అన్నారు. విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగ సమస్యలు మరింత తీవ్రతరం అవుతున్నాయని, తక్షణమే విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాంలు అందకపోవడం దారుణమని అన్నారు.ఆగస్టు 15న విద్యార్థులు పాత యూనిఫాంలతోనే పాఠశాలలకు వెళ్లాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతతో పాటు అనేక సమస్యలు ఉన్నాయని,విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదని అన్నారు.తక్షణమే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందించాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆచరణలోకి తీసుకురాలేదని విమర్శించారు.వెంటనే జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించాలని కోరారు.కరీంనగర్ పట్టణంలోని సైన్స్ కళాశాలలో సరైన తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు,ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు అవసరమైన విద్యా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను



పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్,జిల్లా గర్ల్స్ కన్వీనర్ మానస,రాష్ట్ర కమిటీ సభ్యులు సంజన,జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్,జిల్లా కమిటీ సభ్యులు సురేష్, రోహిత్ సందేశ్ రాకేష్ సన్నీ మణికంఠ జాన్సన్ రిషి,ఓంకార్,అభి,అర్ఫన్,నితిన్, నాయకులు సిరివెన్నెల,సాత్విక,హన్సిక, అమూల్య పాల్గొన్నారు.



## నారాయణ విద్యాసంస్థల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కరీంనగర్ బ్రాంచ్

కరీంనగర్,ఆగస్టు 13(వాయిస్ టుడే): నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఆస్పిరా సదస్సు 3.0 పురస్కారాల మహోత్సవం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించార.ఈ కార్యక్రమంలో కరీంనగర్ బ్రాంచ్ ఈ-కిడ్స్ విభాగం 91 శాతం విద్యార్థుల నిలకడను సాధించినందుకు గాను ప్రత్యేక పురస్కారాన్ని దక్కించుకుంది.ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పొంగూరు రమాదేవి,అధ్యక్షుడు పునీత్ కొత్త చేతుల మీదుగా కరీంనగర్ బ్రాంచ్ ఏజీఎం చైతన్య రావు,ఆర్ఐ సత్యం రావు,ప్రధానోపాధ్యాయులు పి రమ్య,ఉప ప్రధానోపాధ్యాయురాలు శిరీష ఏవో సతీష్ లను వేదికపై ఘనంగా సత్కరించి, పురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఉన్నత పాఠశాల,ఈ-ఛాంప్స్,ఈ-కిడ్స్ విభాగాల పరిశోధన-అభివృద్ధి విభాగాధిపతులు మరియు సమన్వయకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమ్య మాట్లాడుతూ యాజమాన్యానికి, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు నిరంతరం సరైన ప్రోత్సాహాన్ని అందిస్తూ వారు ఉన్నత శిఖరాలను చేరుకునేలా దోహదపడుతున్న నారాయణ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు.ఈ గొప్ప విజయానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.



## భూక్యా తిరుపతి నాయక్ పరామర్శించిన మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్

కరీంనగర్,ఆగస్టు 13(వాయిస్ టుడే): కాలికి శస్త్ర చికిత్స చేసుకున్న కొత్తపెల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ నాయకులు భూక్యా తిరుపతి నాయక్ ను మాజీ పార్లమెంట్ సభ్యులు,తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు మాజీ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా తిరుపతి నాయక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.వినోద్ కుమార్ వెంట స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ బిఆర్ఎస్ నాయకులు జక్కుల నాగరాజు,శ్రీనాథ్ గౌడ్, అంజి,విజయేందర్ రెడ్డి,సంపత్ గౌడ్,సాయి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో బిజెపి నార్త్ జోన్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు

కరీంనగర్, ఆగస్టు 13(వాయిస్ టుడే): భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా కరీంనగర్ నగరంలో భారతీయ జనతా పార్టీ నార్త్ జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్,బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి- నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై జాతీయ జెండా పట్టుకుని విద్యార్థులలో ఉత్సాహం నింపుతూ ర్యాలీని ముందుండి నడిపించారు. తిరంగా ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల మీదుగా కోర్టు చౌరస్తా వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. చేతుల్లో త్రివర్ణ పతాకాలు చేతబూని, భారత్ మాతా కీ జై, వందేమాతరం అంటూ విద్యార్థులు,నాయకులు నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ ప్రదర్శన సాగింది. అనంతరం కోర్ట్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం,ప్రతి ఒక్కరికి జాతీయభావం,దేశభక్తి స్ఫూర్తి లక్ష్యంగా ర్యాలీని చేపట్టినట్లు వెల్లడించారు.ప్రతి ఒక్కరూ హార్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండ రమణారెడ్డి,బారీ అపర్ణ-జితేందర్, కో-ఆప్షన్ మెంబర్ చిగురు రవి, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,పలువురు బిజెపి ముఖ్యనాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతికి ప్రతిరూపం 'తీజ్': విప్ ఆది శ్రీనివాస్

### – భూక్యా రెడ్డి తండాలో కోలాహలంగా తీజ్ ఉత్సవాలు పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోనరావుపేట, ఆగస్టు 13 (వాయిస్ టుడే ): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం భూక్యా రెడ్డి తండాలో తీజ్ పండుగ వేడుకలు గురువారం నాడు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సంప్రదాయ ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండాకు విచ్చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గిరిజనులు తమ సంప్రదాయ పద్ధతుల్లో ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం గిరిజన మహిళలు, యువతులతో కలసి ఆయన తీజ్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తండావాసులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... "మానవాళికి, ప్రకృతికి ఉన్న విడదీయరాని బంధాన్ని చాటిచెప్పే పండుగ తీజ్. గిరిజనుల విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవడం సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి, వారి అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తోంది. తండాల సమగ్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం నిరంతరం అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో పాటు గ్రామ సర్పంచ్ నరేష్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు భూక్యా రెడ్డి తండా ప్రజలు పాల్గొన్నారు.



## కరీంనగర్ నియోజక వర్గ సర్ అధికారిక రిపోర్టును ఇవ్వండి

### వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్,ఆగస్టు 13(వాయిస్ టుడే): నియోజక వర్గ పరిధిలో నిర్వహించిన సర్ అధికారిక నివేదికను ఇవ్వాలని ఈఆర్ఓ ప్రఫుల్ దేశాయ్ ను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ కోరారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ సర్ నివేదిక పార్టీ బిఎల్ఏ కు ఉపయుక్తంగా ఉంటుందని,నియోజక వర్గ పరిధిలో కొత్తగా నమోదు అయిన, ఇతర ప్రాంతాలకు మార్చబడిన, లేదంటే డిలీట్ కాబడిన ఓటర్ల లిస్ట్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్ కోఆర్డినేటర్ మడుపు మోహన్,కాంగ్రెస్ నాయకులు సరిల్ల ప్రసాద్, మొహమ్మద్ అమీర్,సత్తినేని శ్రీకాంత్,అట్టెపు వేణు పాల్గొన్నారు

# మా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు తగవు

## నువ్వు ఖమ్మం రెడ్డివి అయితే మేం కరీంనగర్ కౌశిక్ రెడ్డి మనుషులం

## కమలాపూర్ సభను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదు

### – జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ జావేద్



జమ్మికుంట ఆగస్టు 13 (వాయిస్ టుడే) : కమలాపూర్‌లో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ , మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ సంయుక్తంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమలాపూర్ సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందనే వాస్తవాన్ని మాత్రమే ప్రస్తావించారని తెలిపారు. అదేవిధంగా కమలాపూర్‌లో ఉప్పల్ మండలంగా ప్రకటించాలని ప్రజల తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఈ అంశాలను వక్రీకరించి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ సంస్కృతి కాదన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని, రైతులు, యువత, మహిళలు, దళితులు, బీసీలు, అభివృద్ధి, సాగునీరు, నిధులు, విద్య, వైద్యం తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు, సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మద్దతుతో పనిచేస్తున్న నాయకులను వ్యక్తిగతంగా కించపరచే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదేనని పేర్కొన్నారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, హుందాతనం పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజా నాయకులపై అవమానకర వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలు కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్యబద్ధంగా గట్టిగా స్పందిస్తాయని హెచ్చరించారు. రాజకీయ విభేదాలు ప్రజా సమస్యల పరిష్కారానికే పరిమితం కావాలని, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మదిలో ఉన్నాయని, రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు.



## జమ్మికుంటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

జమ్మికుంట, ఆగస్టు 13 (వాయిస్ టుడే): మన దేశం మన జెండా, మన గర్వం హర్ ఘర్ తిరంగ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుండి భారీ జాతీయ జెండాతో ప్రారంభమైన ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మన జాతీయ జెండా మన దేశ గౌరవానికి ప్రతీక అని, తిరంగ మనలో దేశభక్తిని, ఐక్యతను, స్ఫూర్తిని నింపుతుంది అని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి ప్రతి గుండెలో భారతమాతపై ప్రేమ వెల్లివిరియాలి ఇంటింటా తిరంగ గుండెగుండెలో దేశభక్తి దేశం కోసం దేశ ప్రజల కోసం మనమంతా ఒక్కటే జై హింద్ వందే మాతరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్, వివిధ పార్టీ నాయకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ల కడుపు కొడితే సహించేది లేదు

## హుజురాబాద్‌లో ప్రజలు గెలిపిస్తే హైదరాబాద్‌లో పని చేస్తున్న ఎమ్మెల్యే

**యూత్ కాంగ్రెస్ జమ్మికుంట అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**



జమ్మికుంట, ఆగస్టు 13 (వాయిస్ టుడే): సోమవారం రోజున కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వేదికపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రదర్శించిన తీరు పూర్తిగా దొంగ నాటకమని, అది ఆయన పబ్లిసిటీ పిచ్చికి పరాకాష్ఠ అని జమ్మికుంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ; బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా అనుభవించిన కాలంలో హుజురాబాద్ పేదలకు ఒక్క ఇల్లైనా పంపిణీ చేసావా అంటూ దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలంటూ ఎమ్మెల్యేను నిలదీశారు. హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చొరవతో; కమలాపూర్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ల ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తుంటే, ఓర్వలేక కౌశిక్ రెడ్డి సభా వేదికపై రసాభాస చేయడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను అసంపూర్తిగా, దారుణంగా గాలికి వదిలేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, మౌలిక వసతులు కల్పించి ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తుంటే. కౌశిక్ రెడ్డి మాత్రం హైదరాబాద్ నుండి వచ్చి ఇక్కడ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.

హుజురాబాద్‌లో ప్రజలు గెలిపిస్తే.. గత మూడేళ్లుగా నియోజకవర్గాన్ని వదిలేసి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా! హైదరాబాద్‌లో వారి ముగ్గురు బాసుల చుట్టూ తిరుగుతూ గన్‌మెన్‌లా, పీఏలా, డ్రైవర్‌లా వెట్టిచాకిరీ చేస్తున్న ఈ ఎమ్మెల్యేకి, ఇక్కడి పేదల కష్టాల గురించి మాట్లాడే కనీస అర్హత లేదని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయి రియాలిటీని వదిలేసి సోషల్ మీడియాలో 'రీల్ స్టార్' వేషాలు వేసే ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో వీధి కుక్క కంటే హీనంగా వ్యవహరిస్తూ హుజురాబాద్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తన పార్టీ పెద్దల మెప్పు కోసం, పత్రికల్లో హెడ్‌లైన్స్ కోసం ప్రభుత్వ వేదికలపై గొడవలు సృష్టించడం కాదని, దమ్ముంటే హైదరాబాద్ గులాంగిరి వదిలి హుజురాబాద్ అభివృద్ధి కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఇలాంటి పునరావృతం అయితే, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటామని బుడిగె శ్రీకాంత్ హెచ్చరించారు.




## దయాకర్ రెడ్డిని కలిసిన ఎంపిజే బృందం

ఖమ్మం, ఆగస్టు 13 ( వాయిస్ టుడే): మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా అధ్యక్షుడు తన బృందంతో రెవెన్యూ మంత్రి కార్యాలయంలో దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. అనంతరం బృందం తరపున 'గీటురాయి' పుస్తకాన్ని దయాకర్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే జిల్లా కోశాధికారి ఎండి హకీమ్, జిల్లా ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: యు ఎస్ పీసీ డిమాండ్

నర్సాపూర్ (వాయిస్ టుడే): పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హత్నూర మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ, ఉద్యోగులు నిరసన చేపట్టి స్థానిక తాసిల్దార్ పర్వీన్ షేక్ గారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు లిపిలి లిశ్రీనివాసరావు టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి లిరవీందర్‌లి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న లిపిఆర్ సిలి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు లిడిఏలి లను తక్షణమే విడుదల చేయాలని, లిసిపిఎస్‌లి విధానాన్ని రద్దు చేయాలని మరియు లిపెండింగ్ బిల్స్‌లి అన్నింటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ,ఈనెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగారెడ్డి , రామ రాజు, భవాణి, రమేష్,ప్రతాపరెడ్డి, ప్రవీణ్,సుష్మిత, రవీందర్ యాదవ్, వాసవి, లక్ష్మీ,కరుణశ్రీ, వాణిశ్రీ,సంగీత, వసంత లక్ష్మీ, సునీత, యశోద, శిరీష పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ పనులతో వీఓఏలకు పని భారం

**ఝరాసంగం మండల ప్రధాన కార్యదర్శి రాజు పటేల్**

ఝరాసంగం, ఆగస్టు 13 (వాయిస్ టుడే) : వీఓఏలకు సరైన సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం అనేక రకాల ఆన్‌లైన్ పనులు అప్పగించడం ద్వారా పని భారం పెంచుతోందని ఝరాసంగం మండల నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి రాజు పటేల్ అన్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన మండల కమిటీలో వీఓఏల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వీఓఏల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో వీఓఏలు వెట్టి చాకిరీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న వీఓఏలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ, వారి సమస్యలను పట్టించుకోవడం లేదని రాజు పటేల్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 46 రోజుల పాటు వీఓఏలు సమ్మె చేసిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.20 వేల వేతనం చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వీఓఏలకు సరైన వేతనం లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అతి తక్కువ వేతనంతో పనిచేస్తుండటంతో పలువురు వీఓఏలకు కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు.

**హుజూరాబాద్‌లో మిన్నంటిన నిరసనలు..**

**- కాంగ్రెస్ నాయకుడు స్వామిరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి**

**- జర్నలిస్టులు, ప్రజాసంఘాల భారీ ఆందోళన**




హుజూరాబాద్, ఆగస్టు 13 (వాయిస్ టుడే): జర్నలిస్టుల హక్కులపైనా, వారి నివేశన స్థలాలపైనా కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి తీరును నిరసిస్తూ హుజూరాబాద్‌లో ఆగ్రహజ్వాలలు మిన్నంటాయి. జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలపై న్యాయస్థానంలో వేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని, సొంత పార్టీ మంత్రులను సైతం దుర్భాషలాడుతున్న స్వామిరెడ్డిని కాంగ్రెస్ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ ప్రెస్ క్లబ్, ప్రజాసంఘాల ఉమ్మడి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ పురవీధుల గుండా సాగిన భారీ ర్యాలీతో హుజూరాబాద్ వీధులు హోరెత్తాయి. జర్నలిస్టులతో పాటు ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 50 మంది విలేకరుల పొట్ట కొట్టే కుట్ర...ఈ సందర్భంగా హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి కామని రవీందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎలాంటి సంబంధం లేకపోయినా కేవలం కక్ష సాధింపు ధోరణితోనే కోర్టును ఆశ్రయించి 50 మంది పేద విలేకరుల కడుపు కొట్టేందుకు స్వామిరెడ్డి దారుణమైన కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గత 20 ఏళ్లుగా అద్దె ఇళ్లలో ఉంటూ అరకొర ఆదాయంతో దయనీయ జీవితాలు గడుపుతున్న పాత్రికేయుల స్థలాలను లాక్కోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికార పార్టీలో ఉంటూనే మంత్రులకు, క్షేత్రస్థాయి నాయకులకు మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తున్న ఆయనపై పార్టీ అధిష్ఠానం తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**బోగస్ బిల్లులు.. ప్రభుత్వ భూమి కబ్జా...**

స్వామిరెడ్డిపై తీవ్రస్థాయిలో అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తాయి. ఏ పని చేయకుండానే ఎం బి రికార్డులు సృష్టించి లక్షలాది రూపాయల ప్రభుత్వ బిల్లులు పొందుతున్నాడని నిరసనకారులు బహిరంగంగా ఆరోపించారు. అంతేకాకుండా, హుజూరాబాద్ పట్టణంలోని సర్వే నంబర్ 125లో గల దాదాపు 300 గజాల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా తన వ్యక్తిగత కార్యాలయాన్ని నిర్మించుకున్నారని ధ్వజమెత్తారు. పనులు చేయకుండానే ఎంబి రికార్డులు సృష్టిస్తూ, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించే ఇటువంటి వ్యక్తులు జర్నలిస్టుల స్థలాలపై కేసులు వేయడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు."జర్నలిస్టుల ఇళ్ల స్థలాల వ్యవహారంలో నిర్లక్ష్యం తగదు. రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబు తక్షణమే జోక్యం చేసుకుని ఈ కోర్టు కేసుల చిక్కుముడిని విప్పాలి. విలేకరులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదు." అని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కళాకారుల ఆటపాటలు.. దద్దరిల్లిన నిరసన..**

ర్యాలీ అనంతరం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవంపై కళాకారులు ఆలపించిన ఉద్యమ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి ఆటపాటలతో నిరసన ప్రాంగణం ఉద్యమ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, సందెల వెంకన్న, ప్రియదర్శిని, మాడుగుల ఓదెలు, సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్‌తో పాటు నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయులు, ప్రజాసంఘాల నాయకులు, భారీ సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. స్వామిరెడ్డి వైఖరి మారకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు.



## గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ**

నర్సాపూర్ (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ డిమాండ్ చేశారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గీతన్నల చైతన్య బస్సు యాత్ర గురువారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ కు చేరుకోగా మండల గౌడ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఆగస్టు 02 నుంచి 18 వరకు బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గీతా కార్మికులకు 4వేల పెన్షన్, 10 లక్షల ఎక్స్గ్రేషియో ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం 50 సంవత్సరాల పైబడిన గీతా కార్మికుల అందరికీ పెన్షన్ ఇవ్వాలని కోటి ఈతముక్కలకు నంబర్ వేసి రక్షించాలని కోరారు. ఈత చెట్లను తీసినవారిపై కఠినంగా శిక్షించాలని, ప్రతి సొసైటికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని అన్నారు. గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25 కోట్లు, సంక్షేమం కోసం కేటాయించిన 67 ఏళ్లు కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆగస్టు 18న సర్వాయి పాపన్న జయంతి రోజు ట్యాంక్ బండి పై విగ్రహం ఏర్పాటు చేయాలని సర్వాయిపేట తాటికొండ ఖిలాసాపురం కోటాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఉపసర్పంచ్ పటేల్ శేఖర్ గౌడ్ హత్నూర మండల గౌడ సంఘం నాయకులు మాజీ ఎంపీటీసీ ధనుంజయ గౌడ్ ఆంజనేయులు గౌడ్, రాజా గౌడ్, లక్ష్మణ్ గౌడ్, శేఖర్ గౌడ్, నాగ ప్రభు గౌడ్, రావుల కోరి వెంకటేష్ గౌడ్,రవీందర్ గౌడ్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గోడిశాల గ్రామంలో పురుగుమందుల జాగ్రత్తలపై అవగాహన సదస్సు

**కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట**




సైదాపూర్ (వాయిస్ టుడే ):గొడిశాల గ్రామంలో గురువారం డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ సహకారంతో, నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో బి సి ఐ ఉత్తమ పత్తి నిర్వహణ పద్ధతుల్లో భాగంగా గోడిశాల గ్రామంలో రైతులకు పురుగుమందుల జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్ దమయంతి మాట్లాడుతూ, రైతులు పురుగుమందులను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే ఉపయోగించాలని,పురుగుమందుల లేబుల్‌పై ఉన్న సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో వ్యక్తిగత రక్షణ పరికరాలు (పి పి ఇ) ఉపయోగించడం ద్వారా ఆరోగ్యపరమైన ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

అనంతరం వావిలి ఆకుల కషాయం తయారీపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించి, దాని తయారీ విధానం, సహజ పంట రక్షణ పద్ధతిగా ఉపయోగాలు మరియు ప్రయోజనాలను రైతులకు వివరించారు.అలాగే అత్యంత ప్రమాదకరమైన పురుగుమందులు (హెచ్ హెచ్ పి) వల్ల కలిగే ప్రమాదాలు,తీసుకోవాల్సిన నివారణ చర్యలు, సురక్షితమైన ప్రత్యామ్నాయాలు మరియు ఉత్తమ పంట రక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమం అనంతరం గ్రామంలో హెచ్ హెచ్ పి అవగాహన ర్యాలీ నిర్వహించి, రైతులు మరియు గ్రామ ప్రజలకు పురుగుమందుల సురక్షిత వినియోగం, హెచ్ హెచ్ పి ల వల్ల కలిగే ప్రమాదాలు మరియు పర్యావరణహిత పంట రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్లు తిరుపతి, రఘు ,రావుల లత, గ్రామ సర్పంచ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## భోజనాయక్ తండాలో బోర్ వేయించిన సర్పంచ్

ఝరాసంగం ఆగస్టు 13 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండలంలోని భోజనాయక్ తండాలో గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని సర్పంచ్ సుభాష్ భానోత్ ఆధ్వర్యంలో బోర్ వేయించారు. గ్రామంలో నీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బోర్ వేయించే పనులను సర్పంచ్ సుభాష్ భానోత్ పర్యవేక్షించారు. గ్రామ ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**ఝరాసంగం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన యూఎస్ఎఫ్ఐ నాయకులు**

ఝరాసంగం, ఆగస్టు 13 (వాయిస్ టుడే) : విద్యారంగంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఝరాసంగం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు కరువు భత్యాలను (డీఏ) వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గన్నవరం విమానాశ్రయం నుంచి వారణాసి, కోల్‌కతాకు ఇండిగో నూతన విమాన సర్వీసుల ప్రారంభం

**గన్నవరం విమానాశ్రయంలో సర్వీసులను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**వారణాసి తొలి విమానానికే 130 మంది ప్రయాణికుల బుకింగ్**

**గన్నవరం నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభించాలి : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**




కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వారణాసి, కోల్‌కతా నగరాలకు ఇండిగో నూతన విమాన సర్వీసులను ప్రారంభించింది. ఈ సర్వీసులను ఢిల్లీ నుంచి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి వర్చువల్‌గా ప్రారంభించారు. గన్నవరం విమానాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విమాన సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వారణాసి తొలి విమాన సర్వీసుకే సుమారు 130 మంది ప్రయాణికులు బుక్ చేసుకోవడం విజయవాడకు ఉన్న విమానయాన సామర్థ్యాన్ని చాటుతుందన్నారు. శబరిమల యాత్రికుల సౌకర్యార్థం విజయవాడ నుంచి కొచ్చిన్‌కు నేరుగా విమాన సర్వీసు ప్రారంభించాలని ఇండిగో ప్రతినిధులు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కోరినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ ఏడాదిలోనే గన్నవరం విమానాశ్రయం నూతన టెర్మినల్ భవనాన్ని ప్రారంభించి మరిన్ని నగరాలకు విమాన అనుసంధానం కల్పించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. వారణాసికి నేరుగా విమాన సర్వీసు ప్రారంభించడం వల్ల భక్తులకు ప్రయాణ సమయం, ఖర్చు తగ్గి మరింత సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలకు చెందిన అనేక మంది ఎన్‌ఆర్‌ఐలు విదేశాల్లో నివసిస్తున్న నేపథ్యంలో గన్నవరం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు కూడా ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ కనెక్టివిటీ ఏర్పడితే ఈ ప్రాంత అభివృద్ధికి అది గేమ్‌చేంజర్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఇండిగో సంస్థ షెడ్యూల్ ప్రకారం వారణాసి నుంచి మధ్యాహ్నం 3.55 గంటలకు బయలుదేరే విమానం సాయంత్రం 5.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరిగి సాయంత్రం 6.20 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి రాత్రి 8.15 గంటలకు వారణాసి చేరుకుంటుంది. వారానికి మూడు రోజుల పాటు ఈ సర్వీసులు నడవనున్నాయి. అదే విమానం వారణాసి--కోల్‌కతా మార్గంలో కూడా సేవలు అందించనుంది. టికెట్ ధరలు సుమారు రూ.6,500 నుంచి రూ.8,000 మధ్య ఉండనున్నట్లు ఇండిగో సంస్థ వెల్లడించింది. కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ రామ చారి,ఇండిగో స్టేషన్ మేనేజర్ కౌశిక్ విశాల్ , ఇండిగో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**